ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట

- దారుల్లో గుంతలు తీయించిన అధికారులు
- 'నమస్తే తెలంగాణ' ఎఫెక్ట్

దారిలో గుంత తీయిస్తున్న రెవెన్యూ అధికారులు

నర్సింహులపేట, నవంబర్ 9: ఇసుక అక్రమ రవాణాకు అధికారులు అడ్డుకట్ట వేశారు. ట్రాక్టర్లను తరలిస్తున్న దారుల్లో జేసీబీతో గుంతలు తీయించారు. మండలంలోని ఫకీరతండా గ్రామ పంచాయతీ పరిధిలో బొడ్డితండా వద్ద ఆకేరువాగు నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేసేందుకు ఇటీవల రహదారి ఏర్పాటు చేశారు. ఈ విషయంపై ఈ నెల 7న నమస్తే తెలంగాణ దినపత్రికలో 'ఇసుక దందాకు దారి ఏర్పాటు' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన తహసీల్దార్ నాగరాజు శనివారం సాయంత్రం ఇసుకను తరలించేందుకు ఏర్పాటుచేసిన దారిలో జేసీబీతో గుంత తీయించారు. రెండు రాత్రులు చిన్నగూడురు, మహబూబాబాద్, ఫకీరతండాకు చెందిన 40 ట్రాక్టర్ల ఇసుకను తరలించారని ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ హెచ్చరించారు. వచ్చే యాసంగి వరి సాగుకు నీటికి ఇబ్బంది లేకుండా ఇసుక రవాణా అడ్డుకట్ట వేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

- 'స్పెషల్ సమ్మరీ రివిజన్'ను అర్హులు వినియోగించుకోవాలి
- కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

కురవి: సమగ్ర కుటుంబ సర్వే వివరాలను పరిశీలిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

కురవి, నవంబర్ 11: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించి, తమ వివరాలను నమోదు చేసుకోవాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. సర్వేలో పూర్తి సమాచారాన్ని ఎన్యుమరేటర్లు సేకరించాలన్నారు. కురవిలో, అయ్యగారిపల్లిలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే, స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని శనివారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడారు. విధుల్లో ఎలాంటి అలసత్వం వహించొద్దని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 4 మున్సిపాలిటీలు, 18 మండలాల్లో సర్వేకోసం 1,884 మంది ఎన్యుమరేటర్లు, 186 మంది సూపర్‌వైజర్లు, 18 మండలాలకు జిల్లాస్థాయి అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించి పారదర్శకంగా, వేగంగా, సర్వేను నిర్వహించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. మూడు రోజులుగా హౌసింగ్ స్టిక్కరింగ్ పూర్తి చేశామని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పకడ్బందీగా చర్యలు తీసుకొని రోజువారీ నివేదికలు సేకరిస్తున్నట్లు తెలిపారు. సర్వే రికార్డులను అత్యంత జాగ్రత్తగా భద్రపరుస్తామని, రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో స్పెషల్ సమ్మరీ రీవిజన్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. క్యాంపులో మార్పులు చేర్పులు తదితర అంశాల కోసం అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవల్ అధికారులు సిద్ధంగా ఉంటారని తెలిపారు. అనంతరం మానుకోట పట్టణంలో నిర్వహించిన సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ సూచనల ప్రకారమే సర్వేలో సమాచారం సేకరించాలన్నారు. ప్రత్యేక అధికారి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, తహసీల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీడీవో వీరబాబు ఉన్నారు.

భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

ఈనెల 15న కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని కందికొండ లక్ష్మీనర్సిహాస్వామి జాతరకు వచ్చే భక్తులకు అనుగుణంగా అధికారులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశించారు. శనివారం కందికొండ గ్రామంలోని లక్ష్మీనరసింహాస్వామి కల్యాణం, వేంకటేశ్వరస్వామి కల్యాణ జాతర ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అన్ని విభాగాల అధికారులు సంయుక్తంగా, ప్రణాళికా ప్రకారం పని చేసి జాతరను విజయవంతం చేయాలన్నారు. ముఖ్యంగా రోడ్డు పనులను వెంటనే పూర్తి చేసి, పార్కింగ్ స్థలం వేరుగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.


కేసీఆర్‌తో మాజీ మంత్రి ఎర్రబెల్లి, యువజన నాయకుడు హరీశ్

కేసీఆర్‌ను కలిసిన యువజన నాయకుడు

తొర్రూరు, నవంబర్ 9: తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఎర్రవల్లిలోలి తన ఫామ్‌హౌస్‌లో మండలంలోని నాంచారిమడూర్ గ్రామానికి చెందిన యువజన నాయకుడు శీల హరీశ్‌గౌడ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశాడు. యువత రాజకీయాల్లో కీలకమని గుర్తుచేస్తూ కష్టపడి అన్ని విధాలా పార్టీకి సహకరించాలని సూచించినట్లు తెలిపారు.

కొమరవెల్లిని పరామర్శిస్తున్న రెడ్యానాయక్

కొమరవెల్లికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నర్సింహులపేట, నవంబర్ 9: మండలంలోని పెద్దనాగారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గాడుదుల కొమరవెల్లి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. శనివారం మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అతడిని పరామర్శించారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో పార్టీ నాయకులు వీరాస్వామి, వంశీ, లింగ్యా నాయక్, కృష్ణ, లింగమల్లు, రాములు, మధు, వీరభద్రం, వెంకన్న, రవి, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

చందు కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

చిన్నగూడూరు: కురవి మండలం జగ్యతండాకు చెందిన భూక్యా చందు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడంతో మంజూరైన రూ.2లక్షల ఇన్సూరెన్స్ చెక్కును శనివారం ఉగ్గంపల్లిలోని తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ జిల్లా నాయకుడు ఆయూబ్‌పాషా ఉన్నారు.

కౌశిక్‌రెడ్డి అరెస్టు అప్రజాస్వామికం

బయ్యారం, అక్టోబర్ 9: దళిత బంధు అమలు కోసం ధర్నా చేస్తున్న దళితులకు మద్దతు ఇచ్చిన హూజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ నాయకులు ఇస్లావత్ వీరన్న, ఏనుగుల ఐలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాపాలన అంటే ప్రజల తరపున అడిగేవాళ్లను అరెస్టు చేయడమేనా? అని ప్రశ్నించారు. పేద దళిత కుటుంబాలకు దళిత బంధు రిలీజ్ చేయమనడం తప్పుకాదని, ఒక ఎమ్మెల్యే అని చూడకుండా దుర్మార్గంగా అరెస్ట్ చేయడం బాధాకరమన్నారు.

యథావిధిగా రైళ్ల రాకపోకలు

డోర్నకల్, నవంబర్ 9: డోర్నకల్ బైపాస్‌లో శుక్రవారం రాత్రి పట్టాలు తప్పిన గూడ్స్ రైళ్ల మూడు వ్యాగన్లలో రైల్వే అధికారులు శనివారం రెండు వ్యాగన్ల మరమ్మతులు చేశారు. వాటిని డోర్నకల్ రైల్వే స్టేషన్‌కు తరలించారు. ఒక వ్యాగన్‌ను బైపాస్‌లో పక్కన పెట్టారు. రైళ్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా చూశారు. పట్టాలు తప్పిన గూడ్స్ రైలును రైల్వే అధికారులు బీడీసీఆర్‌కు పంపించారు.

రెండు తలలతో గొర్రెపిల్ల జననం

నెల్లికుదురు, నవంబర్ 9: మండల కేంద్రంలోని కావటి పిచ్చయ్యకు చెందిన గొర్రెకు శనివారం రెండు తలలతో గొర్రెపిల్ల జన్మించింది. వింతగా ఉండడంతో చూసేందుకు స్థానికులు తరలివస్తున్నారు.

ఆర్థిక బలోపేతానికి పొదుపు అవసరం

మరిపెడ, నవంబర్ 9: కుటుంబాల ఆర్థిక బలోపేతానికి ప్రతి ఒక్కరూ పొదుపు చేయాలని ప్రగతి సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గద్దల జాన్ అన్నారు. శనివారం మండలంలోని అబ్బాయిపాలెంలో సంస్థ ఆధ్వర్యంలో రైతులకు, పొదుపు సంఘాల బాధ్యులకు పొదుపుపై అవగాహన కల్పించారు. అన్నివర్గాల ప్రజలు పొదుపు పాటించాలన్నారు. సంస్థ మండల, గ్రామ కోఆర్డినేటర్లు పరశురాములు, అఖిల్, సువార్త, వీరభద్రం, మహేశ్వరి ఉన్నారు.

సర్దార్‌గంజ్ ఎయిర్‌పోర్టు డైరెక్టర్‌గా భీకునాయక్

కురవి(సీరోలు), నవంబర్ 9: సీరోలు మండల కేంద్ర శివారు రేకులతండా గ్రామపంచాయతీ పరిధిలోని రూప్లానాయక్ తండాకు చెందిన తేజావత్ భీకునాయక్ ఢిల్లీలోని సర్దార్ గంజ్ ఎయిర్‌పోర్టు డైరెక్టర్‌గా ఎంపికైనట్లు శనివారం తెలిపారు. ప్రస్తుతం ఆయన ఎయిర్‌పోర్టు డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఎయిర్‌పోర్టు డైరెక్టర్ పరీక్షా ఫలితాలు శుక్రవారం విడుదలకాగా, డైరెక్టర్‌గా ఎంపికయ్యాడని, ఈ సందర్భంగా జిల్లా వాసులు, ఉమ్మడి కురవి మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు మైనార్టీ విద్యార్థులు

తొర్రూరు, నవంబర్ 9: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్-17 బాలికల 68వ రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థినులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పీ శైలజ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థినులు ఏ సంజన, బీ రేవతి, ఎన్ శ్రావిక, మేఘన, మానస, 9వ తరగతి విద్యార్థిని బీసుస్మిత ఈనెల 11 నుంచి 13 వరకు నిజామాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల పీడీ ఉమ, పాఠశాల పీఈటీ కల్యాణి, ఉపాధ్యాయులు అభినందించారు.

తొర్రూరు: విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శైలజ

పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 9: పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సబ్‌యూనిట్ అధికారి వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలోని రజక సంఘం భవనంలో అంగన్‌వాడీల ద్వారా నిర్వహించిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రతిరోజు అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లలకు ఉడికించిన గుడ్డు పెట్టాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంచాలన్నారు. ఏఎన్ఎంలు ఉమారాణి, అరుణ, పద్మ పాల్గొన్నారు.

ధాన్యానికి బోనస్ కోసం పోరాడాలి

కేసముద్రం/మహబూబాబాద్ రూరల్, నవంబర్ 9: ధాన్యానికి బోనస్ ఇవ్వకుండా జాప్యం చేస్తున్న ప్రభుత్వంపై పోరాడాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మండలంలోని కల్వలలో శనివారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇచ్చిన హామీ మేరకు సన్నరకం, దొడ్డు రకం అనే తేడా లేకుండా ప్రతి పంటకు మద్దతు ధర, రూ.5 బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలని, రైతు భరోసా అందించాలన్నారు. కార్యక్రమంలో కే వీరన్న, పీ యాకయ్య, ఏ కట్టయ్య, బీ ఎల్లయ్య, జానకి, రాముడు ఉన్నారు. అదేవిధంగా అమరవీరుల స్ఫూర్తితో సమస్యలపై పోరాటం చేయాలని కొత్తపల్లి రవి అన్నారు. వీఎస్ లక్ష్మీపురంలో సురేశ్ స్తూపం వద్ద జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలో పేదరికం, నిరుద్యోగాన్ని నివారించడంలో కేంద్రంలోని బీజేపీ పూర్తిగా విఫలమైందన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జోనల్ ఆఫీసర్ స్వరూపారాణి

11 నుంచి జోనల్‌స్థాయి స్పోర్ట్స్ మీట్

మరిపెడ, నవంబర్ 9: మరిపెడలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, కళాశాల(బాలుర)లో ఈనెల 11 నుంచి 14 వరకు 10వ జోనల్ స్పోర్ట్స్‌మీట్ ఏర్పాటు చేస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జోనల్ ఆఫీసర్ స్వరూపారాణి తెలిపారు. శనివారం మున్సిపల్ కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 4 రోజులపాటు కొనసాగే ఈ పోటీలకు 11 గురుకుల పాఠశాలల నుంచి 935 మంది క్రీడాకారులు పాల్గొంటారన్నారు. అండర్ 14, 17, 19 బాలుర విభాగాల్లో వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటన్, కబడ్డీ, హ్యాండ్‌బాల్, ఖోఖో, క్యారం, చెస్, షాట్‌పుట్, టెన్నీకాయిడ్, లాంగ్‌జంప్‌తో పాటు వివిధ స్థాయిల్లో అథ్లెటిక్స్ కార్యక్రమాలు ఉంటాయన్నారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు స్పోర్ట్స్‌మీట్-2024 దోహదం చేస్తుందన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే రాంచంద్రూ నాయక్, కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్‌కేకన్ హాజరవుతారన్నారు. ప్రిన్సిపాల్ దయాకర్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పీడీలు రవికుమార్, వెంకటేశ్వర్లు, మీడియా కోఆర్డినేటర్ నరేందర్ పాల్గొన్నారు.

స్నేహితుడికి ఆర్థిక సాయం

కేసముద్రం, నవంబర్ 9: మండలంలోని తిమ్మంపేటకు చెందిన డ్రైవర్ పోలు వెంకన్న కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వైద్య ఖర్చుల కోసం ట్యాక్సీ డ్రైవర్, ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఆయనను పరామర్శించి రూ.13వేల ఆర్థిక సాయం అందించారు. చిలుముల మహేశ్, పింగిలి సంతోష్, నాగుల్‌మీరా, నాగబోయిన నర్సయ్య, నాగన్న, గణేశ్, తాజ్ ఉన్నారు.

కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలి

డోర్నకల్/నెల్లికుదురు, నవంబర్ 9: జనవరి ఒకటి, 2025 వరకు 18 ఏండ్లు నిండిన వారు కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని డీటీ వీరన్న అన్నారు. శనివారం డోర్నకల్‌లో కొత్త ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. నెల్లికుదురు మండలంలోని మేచరాజుపల్లి, ఎర్రబెల్లిగూడెం, కాచికల్, గ్రామాల్లో ఓటరు నమోదు ప్రక్రియను తహసీల్దార్ కే రాజు పరిశీలించి బీఎల్‌వోలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 18 ఏండ్లు నిండిన వారు ఓటు హక్కుకోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

హైమావతి

డోర్నకల్: విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం నరసింహారావు

కురవి/డోర్నకల్, నవంబర్ 9: హైదరాబాద్ మల్కాజ్‌గిరిలో ఈనెల 10నుంచి 12 వరకు అండర్-17 విభాగంలో జరిగే బాలబాలికల రగ్బీ రాష్ట్రస్థాయి పోటీలకు రాజోలు పాఠశాల విద్యార్థిని డీ హైమావతి ఎంపికైనట్లు హెచ్ఎం రవికుమార్, పీడీ కాశీనాథ్ తెలిపారు. గత నెలలో డోర్నకల్‌లో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో హైమావతి పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైందన్నారు. శనివారం పాఠశాలలో విద్యార్థిని, పీడీ కాశీనాథ్‌ను ఉపాధ్యాయులు అభినందించారు. అదేవిధంగా డోర్నకల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు నవనీత్, బిందు అండర్-17 విభాగంలో రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక య్యారు. ఈనెల 10 నుంచి 12 వరకు మేడ్చేల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు రవి కుమార్ తెలిపారు. విద్యార్థులను పాఠశాల హెచ్ఎం బండి నరసింహారావు, ఉపాధ్యాయులు రవి కుమార్, అప్పిరెడ్డి, శంకర్, శ్రీనివాస్ అభినందించారు.

ఏంటల బోనస్‌పై నిలదీయాలి

దంతాలపల్లి: పార్టీ జెండా ఎగురవేస్తున్న నాయకులు

దంతాలపల్లి/కురవి/కొత్తగూడ, నవంబర్ 9: రైతుల పంటలకు గిట్టుబాటు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి నేటికీ ఇవ్వడం లేదని, గ్రామాలకు వచ్చిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, అధికారులను నిలదీయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ తొర్రూరు డివిజన్ నాయకులు ఊడుగుల రాములు, సెగ్గం యాకయ్య అన్నారు. అమరవీరుల వర్ధంతి సభల వారోత్సవాల్లో భాగంగా శనివారం పెద్దముప్పారం, కుమ్మరికుంట్ల గ్రామాల్లో వారు పార్టీ జెండాలను ఆవిష్కరించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని తక్షణమే కాంటాలు పెట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయలని న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కే మదార్ అన్నారు. కురవి మండలంలో బంచరాయితండా జీపీలో హచ్చన్న స్తూపం వద్ద పార్టీ నాయకుడు తావు అధ్యక్షతన నిర్వహించిన సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతామని న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కార్యదర్శి శ్రీశైలం అన్నారు. శుక్రవారం రాత్రి దుర్గారంలో సిద్ధబోయిన పాపయ్య స్తూపం వద్ద శ్రీను జెండాను ఆవిష్కరించారు. ఎదుళ్లపల్లిలో బండారి రామ్మూర్తి, జినుకల ఐలయ్య, పోర్ల బయన్న స్తూపాలపై పార్టీ ఎస్‌డీఎస్‌సీ నాయకులు గజ్జి సోమన్న జెండాను ఎగురవేశారు.

'జాతీయస్థాయి హాకీ'కి కొత్తపేట క్రీడాకారుడు

ఉమేశ్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ రహీం

బయ్యారం, నవంబర్ 9: జాతీయస్థాయి హాకీ క్రీడా పోటీలకు మండలంలోని కొత్తపేటకు చెందిన క్రీడాకారుడు పిల్లల ఉమేశ్ ఎంపికయ్యాడు. మహబూబాబాద్ మైనార్టీ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న ఉమేశ్ ఇటీవల సంగారెడ్డి జిల్లాలో జరిగిన 68వ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్ అండర్ 17 విభాగంలో ప్రతిభ చూపి జాతీయస్థాయికి ఎంపికయ్యాడు. ఈ నెల 22 నుంచి 27 వరకు హరియాణాలో జరిగే జాతీయస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా శనివారం కళాశాల ప్రిన్సిపాల్ ఎండీ రహీంహుస్సేన్, పీడీ రవీందర్ ఉమేశ్‌ను సన్మానించారు. తమ కుమారుడు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడంపై తల్లిదండ్రులు నర్సింహారావు, కళావతి సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సీపీఎం రూరల్ కార్యదర్శిగా రామ్మూర్తి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 9: సీపీఎం మానుకోట రూరల్ కార్యదర్శిగా పట్టణానికి చెందిన దుడ్డేల రామ్మూర్తి మూడో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. శనివారం నిర్వహించిన పార్టీ కార్యకర్త సమావేశంలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ఎన్నుకున్నట్లు తెలిపారు. కమిటీ సభ్యులుగా కుర్ర మహేశ్, జోగ్య నాయక్, గణేశ్, సుధాకర్, సురేశ్, బ్రహ్మం, బాలునాయక్ ఎన్నికయ్యారని, నూతన కమిటీకి నాయకులు అభినందనలు తెలిపారు.

పంట మార్పిడితో లాభదాయకం

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 9: పంట మార్పిడిలో ఆయిల్‌పామ్ సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమలశాఖ అధికారి మరియన్న అన్నారు. శనివారం మండలంలోని లక్ష్మీపురంతండా, ఈదులపూసపల్లి గ్రామాల్లోని ఆయిల్‌పామ్ తోటలను ఆయన పరిశీలించి మాట్లాడారు. మొదటి మూడేళ్ల వరకు పూల గుత్తులను తొలగించాలని, ఎల్లప్పుడు మొక్కల పాదుల వద్ద తేమ ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఆరోగ్యాన్ని రక్షించుకోవాలి

పెద్దవంగర, నవంబర్ 9: విద్యార్థులు ఆరోగ్యసూత్రలపై వగాహన పెంచుకోవాలని డాక్టర్ మానస అన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ పెద్దవంగర ఆధ్వర్యంలో శనివారం చిన్నవంగరలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విద్యార్థులు వ్యాయామం చేయాలని, బాలికలకు అనుకోని ప్రమాదం జరిగితే అత్యవసర సాయం కోసం 1098కి ఫోన్ చేసి రక్షణ పొందవచ్చన్నారు. ఎస్‌వో స్రవంతి, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు శ్రీనివాస్, రేణుక, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ మానస

నిరుపేదలకు ఆర్థిక భరోసా 'సీఎంఆర్ఎఫ్'

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 9: నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసాగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. 190 కుటుంబాలకు రూ.48.85లక్షల చెక్కులను అందించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా పట్టణంలో ఇటీవల ఉద్యోగోన్నతి పొందిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై వారిని సన్మానించారు. అంబేద్కర్, సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

నేడు శంఖారావం కవిత సంపుటి ఆవిష్కరణ

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 9: ప్రముఖ కవి, రచయిత సంకెపల్లి శ్రీనివాస్ రెడ్డి రచించిన శంఖారావం కవిత సంపుటి స్థానిక ఎస్ఎస్‌బీఎల్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఆవిష్కరించనున్నట్లు శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

18 వరకు ఫీజు చెల్లించాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 9: జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల ఫీజును ఈ నెల 18 వరకు చెల్లించాలని డీఈవో రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలల హెచ్ఎంలు, విద్యార్థులు సకాలంలో ఫీజులు చెల్లించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వివరాల కోసం 98497 61012 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

రోడ్డుకు యూత్ సభ్యుల మరమ్మతు

కొత్తగూడ, నవంబర్ 9: భారీ వర్షాల కారణంగా మండలంలోని గాడెవాగు సమీపంలో బ్రిడ్జితోపాటు రోడ్డుకు ఇరువైపులా కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారింది. దీంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు పట్టించుకోకపోవడంతో శనివారం జెన్ఎల్ఎన్‌వైసీ యూత్ సభ్యులు శ్రమదానంతో రోడ్డు ఇరువైపులా మరమ్మతులు చేశారు. నర్సంపేట- కొత్తగూడ మీదుగా గంగారం వైపు నిత్యం వందలాది వాహనాలు వెళ్తుంటాయి. రోడ్డు సరిగా లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జేఎల్ఎన్‌వైసీ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ ఆధ్వర్యంలో శ్రమదానం చేసి ప్రమాదాలు నివారించేందుకు కృషి చేశారు. దీంతో ప్రయాణికులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

శ్రమదానం చేస్తున్న యూత్ సభ్యులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

WANTED

jobs Apply Now!

★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME

I GUNDAM RAMADEVI D/o GUNDAM MALLAIAH (Old Name) H. No. 25-8-1/B Bhavani Nagar, Kazipet, Dist: Hanumakonda Pincode-506003 TG, India has been changed my Name as VERAMALLA RAMADEVI W/o VERAMALLA RAJAGOPAL (New Name) for all future purposes.

CHANGE OF NAME

★I, THOTTE SHOBHA RANI W/o THOTTE RAVI Resident of Balaji Nagar, H.No